క్లుప్తంగా

నేడు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి ఫీడర్‌ ప్రధాన విద్యుత్‌ లైన్‌పై జంగిల్‌ క్లియరన్స్‌ (ట్రీ కటింగ్‌) పనుల కారణంగా శనివారం విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ డీఈ ఈఈ బి.దివాకర్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అమీనాబాద్‌, చెరకుంపాలెం, చికిలింత, దూసరపాము, జడ్డంగి, కింద్ర, లబ్బర్తి, లాగరాయి, లోదొడ్డి, మారేడుబాక, తంటికొండ, వాతంగి, వంచంగి పంచాయతీల్లోని గ్రామాలకు ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్‌ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు


ఎలుగుబంటి దాడిలో గాయపడిన లచ్చన్న

హుకుంపేట: ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని కొట్నాపల్లి పంచాయతీ ఎగమాలపాడు గ్రామానికి చెందిన గెమ్మెలి లచ్చన్న అనే వ్యక్తి కట్టెల కోసం సమీపంలో కొండపైకి వెళ్లాడు. కర్రలు నరుకుతున్న సమయంలో ఎలుగుబంటి వెనక వైపు నుంచి దాడి చేయడంతో తలపై బలమైన గాయతో తీవ్ర రక్తస్రావమై, ఎలుగుబంటి నుంచి తప్పించుకుని గ్రామానికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటుహుటిన హుకుంపేట ఆస్పత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

23న గంగాలమ్మ పండగ

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలో వేంచేసిన గంగాలమ్మ అమ్మవారి పండు గను ఈనెల 23 నిర్వహించనున్నట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. ఆ రోజు అమ్మవారికి నూతన వస్త్రాలు అలంకరించి సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తామన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఊరేగింపు నిర్వహణను రద్దు చేశామన్నారు. పూజాద్రవ్యాలను పవనగిరి క్షేత్రం ద్వారా భక్తులకు ఉచితంగా సరఫరా చేస్తామన్నారు.

అడవులతోనే మానవాళి మనుగడ


పినకోటలో మాట్లాడుతున్న సర్పంచ్‌ గణేష్‌ తదితరులు

అనంతగిరి: మండలంలోని పినకోట పంచాయతీ కేంద్రంలోని శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలోని అడవుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోని సర్పంచ్‌ గణేష్‌ మాట్లాడుతూ ఎండతీవ్రత కారణంగా ఆకతాయిలు నిప్పుపెట్టడంతో ప్రస్తుతం అడవులు కార్చిచ్చుకు గురవుతున్నాయని, దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు అడవులను కాపాడుకోవాలన్నారు. అడవుల సంరక్షణతోనే మానవాళి మనుగడ మూడిపడి ఉంటుందన్నారు. అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో నేలకూలిన చెట్లు


పడిపోయిన మామిడిచెట్లు

కొయ్యూరు: మండలంలోని గురువారం రాత్రి ఈదురుగాలుల బీభత్సానికి కొయ్యూరు–రాజేంద్రపాలెం రహదారిలో పెద్ద మామిడిచెట్టు నేల కూలింది.దీంతో ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న మామిడిచెట్టు పడిపోయింది. శుక్రవారం ఉదయానికి చెట్లను తొలగించకపోవడంతో కొయ్యూరు–నర్సీపట్నం, ఏలేశ్వరం, పాడేరుకు వెళ్లే బస్సులు నిలిచిపోయాయి. పోలీసులకు సమాచారం రావడంతో వెంటనే జేసీబీని తీసుకువచ్చి చెట్టును తొలగించారు.దీంతో సమస్య పరిష్కారమైంది.



గ్రామాల్లో అభివృద్ధి పరవళ్లు


చింతపల్లిలో గిరిజన సంక్షేమ శాఖ బాలురు ఆశ్రమ పాఠశాల

చింతపల్లిరూరల్‌: మండలంలో పంచాయతీల్లో అన్ని గ్రామాలు ఒకప్పుడు మౌలిక సదుపాయాలకు దూరంగా ఉండేవి. చింతపల్లి, చౌడుపల్లి, కొమ్మంగి, పలు గ్రామాలు పేరుకు పంచాయతీ కేంద్రలు అయినా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా కనీస అభివృద్ధి నోచుకోలేదు. ఈ పంచాయతీల పరిధిలో సుమారు 50 రెవెన్యూ గ్రామాలున్నాయి. జనాభా సుమారు 17000 పై మాటే వైఎస్సార్‌ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఐదేళ్ల కాలంలో మండలంలో అన్ని పంచాయతీ రూపురేఖలే మారిపోయాయి. జగనన్న ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతోపాటు సంక్షేమం, అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించడంతో గ్రామం రూపురేఖలే మారిపోయాయి.

ఈపంచాయతీలో సుమారు 50 గ్రామాలుండగా ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు ఉంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సచివాలయ వ్యవస్థ ,ఆర్బీకే కేంద్రాలు, వెల్‌నేస్‌ సెంటర్‌లు అందుబాటులోకి తెచ్చారు.దీంతో ప్రతి పంచాయతీల్లో ఈ భవనాలు నిర్మాణాలకు ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేసింది. అదే విధంగా గ్రామాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు, అవసరాలకు చేరువ చేసింది. అదే మాదిరిగా పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ దాల్చి, వాటి రూపురేఖలను మార్చేసింది.

- మండలంలో 17 పంచాయతీల్లో 21 గ్రామ సచివాలయాలు గాను ఒక్కో సచివాలయ భవనానికి రూ.43.6 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ.23.94 లక్షలు ,వెల్‌నెస్‌ సెంటర్‌ నిర్మాణానికి రూ.20.8 లక్షలు గాను ప్రభుత్వం కేటాయించింది. దీంతో 17 పంచాయతీల్లో ఆయా భవనాల నిర్మాణాల కోసం రూ.18, 55, 14,000 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.
- చింతపల్లి పంచాయతీలో గడప గడప ద్వారా 20 సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.56.3 లక్షలు ప్రభుత్వం నిధులు అందించి పనులను పూర్తిచేసింది. స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలురు ఆశ్రమ పాఠశాలలో నాడు–నేడు ద్వారా రూ.66లక్షలతో అభివృద్ధి పనులు జరిగాయి. సకల సదుపాయాలు అందుబాటులో రావడంతో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.
- చౌడుపల్లి పంచాయతీలో 12 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40లక్షలు ప్రభుత్వం నిధులు అందించి పనులను పూర్తిచేసింది.
- కొమ్మంగి పంచాయతీలో 9 సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.40 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా 5 రోడ్లు పూర్తయ్యాయి.

ఇవి కాక మిషన్‌ కనెక్ట్‌ పాడేరు పథకంలో పలు రహదారి లేని గ్రామాలకు ప్రస్తుతం గ్రావెల్‌ రహదారుల నిర్మాణాలకు అవసరమైన చర్యలు చేపట్టారు.

పంచాయతీల్లో వివిధ పథకాల ద్వారా పొందిన లబ్ధి వివరాలు

పథకం	పంచాయతీ	లబ్ధిదారులు	నిధుల జమ(సుమారు)
అమ్మఒడి	చింతపల్లి	393	రూ.5,10,9000
	చౌడుపల్లి	328	రూ. 45,76,000
	కొమ్మంగి	447	రూ.1,89,49,645
వైఎస్సార్‌ చేయూత	చింతపల్లి	216	రూ.40,50,000
	చౌడుపల్లి	208	రూ.89,81,250
	కొమ్మంగి	211	రూ.8,92,5000
జగనన్న చేదోడు	చింతపల్లి	119	రూ. 1,191,000
	చౌడుపల్లి	20	రూ. 3,00,000
	కొమ్మంగి	11	రూ.1,90,000
జగనన్న వసతి దీవెన	చింతపల్లి	185	రూ.19,83,054
	చౌడుపల్లి	44	రూ.3,71,515
	కొమ్మంగి	87	రూ.8,45,624

ఐదేళ్లలో అనూహ్యంగా అభివృద్ధి



గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకులు మా పంచాయతీని కనీసం పట్టించుకోలేదు. కనీస మౌలిక సదుపాయాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అప్పటి టీడీపీ పాలకులకు పలుమార్లు వినతులిచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీ రూపురేఖలు మారాయి. అన్ని రంగాల్లోనూ మా పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోంది.

– దురియా పుష్పలత, సర్పంచ్‌, చింతపల్లి

జగనన్నకు రుణపడి ఉంటాం



మునుపెన్నడూ లేని అభివృద్ధి మా పంచాయతీలో జరిగింది. గతంలో మా గ్రామానికి కనీసం రోడ్లు, తాగునీరు వంటి కనీస సదుపాయాలు లేవు. గతుకుల రోడ్లతో నానా అవస్థలు పడ్డాం. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకులు గిరిజన ప్రాంతాన్ని విస్మరించారు. జగనన్న ప్రభుత్వంలో సీసీ రోడ్లు, తాగునీరు, వంతెనలు, పట్టాలు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరిగింది. పేదల జీవితాలను మార్చిన జగనన్నకు రుణపడి ఉంటాం.

– నూకాలమ్మ, పెద్దపైపువీధి, చింతపల్లి గ్రామం


చింతపల్లిలో ఆర్బీకే కేంద్రం


కొమ్మంగి గ్రామంలో సీసీ రోడ్డు


చింతపల్లిలో గ్రామ సచివాలయం

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం


చిట్టంరాయిలో గ్రామస్తులతో వైఎస్సార్‌సీపీ నాయకులు


పెదమట్టపల్లిలో జైజగనన్న అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

పెదబయలు: మండలంలోని సీకరి పంచాయతీలోని చిట్టంరాయి, వెల్లపాలెం, పన్నెడ గ్రామాల్లో రాష్ట్ర అగ్రో డైరెక్టర్‌ వనల్ప సన్యాసి, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, నేతలు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే అందరి లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం చేరువైందన్నారు. జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రతిపక్ష కూటములు మోసపూరిత హామీలు ప్రకటిస్తున్నాయని, నమ్మవద్దన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసి జర్సింగి గంగాభవాని, సీకరి, బొండాపల్లి సర్పంచ్‌లు గుల్లేలు కృష్ణారావు, మత్స్యరాజు, మాజీ సర్పంచ్‌ అనిత, నాయకులు ధనలక్ష్మి, కనకరాజు,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ పురం: మండలంలోని పెదమట్టపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ మాదిరెడ్డి సత్తిబాబు పార్టీ శ్రేణులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. జేసీఎస్‌ మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, నాయకులు గంగులు, శ్రీనివాస్‌, మురళి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచ్‌ పిట్టా రామారావు, నాయకులు గౌతమ్‌, జయరాజు, నాగేశ్వరరావు, సుబ్బమ్మ, వీరాస్వామి, శ్రీధర్‌, నరేష్‌, చినరాజారావు, చైతన్య, జోగారావు, రాహుల్‌, రాజేంద్ర, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన


కుద్రవాడలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్‌ వెంకట రామారావు


రాజవొమ్మంగిలో ఉపాధి వేతనదారులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్‌ సత్యనారాయణ

మారేడుమిల్లి/రాజవొమ్మంగి: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఈ మేరకు ఓటు ప్రాధాన్యతపై మారేడుమిల్లి మండలం కుద్రవాడలో గ్రామస్తులకు తహసీల్దార్‌ ఎ.వెంకట రామారావు, రాజవొమ్మంగిలో ఉపాధి వేతనదారులకు తహసీల్దార్‌ డి.వి.సత్యనారాయణ శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని, దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. ఆర్‌ఐ ఏసుబాబు పాల్గొన్నారు.

తగ్గిన జీడిమామిడి దిగుబడి.. ఆందోళనలో రైతులు


జీడిమామిడి పంట్ల నుంచి పిక్కలను సేకరిస్తున్న మహిళా రైతు


జీడిమామిడి కాపు

రాజవొమ్మంగి: ప్రతికూల వాతావరణ పరిస్థితులు పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది రంపచోడవరం డివిజన్‌ వ్యాప్తంగా జీడిమామిడి పంట దిగుబడి బాగా తగ్గడంతో గిరిరైతు డీలా పడ్డాడు. ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడి ఆశించే రైతన్న ఈ ఏడాది 3 క్వింటాళ్లతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పూత దశలో (డిసెంబర్‌ నెలలో) మిచాంగ్‌ తుఫాను పంటను దెబ్బతీసింది. పూత రాలిపోయి పిందెలు రాని పరిస్థితి నెలకొంది. ఆ తరువాత ఏర్పడిన పరిస్థితుల వల్ల దిగుబడి తగ్గిపోడానికి కారణంగా వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. రంపచోడవరం డివిజన్‌లో ఈ–క్రాపు లెక్కల ప్రకారం 29,800 ఎకరాల్లో జీడిమామిడి తోటలు ఉన్నట్టు హార్టీకల్చర్‌ రంపచోడవరం డివిజనల్‌ ఆఫీసర్‌ కె.ముత్తయ్య తెలిపారు. శివారుల్లో ఈ–క్రాపులో నమోదు కాని మరో 15,000 ఎకరాల్లో జీడిమామిడి తోటలు ఉన్నట్టు ఒక అంచనా. కాగా పండిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పంట దిగుబడి తగ్గిపోయినట్టు చెబుతున్నారు. ఇదిలా ఉండగా అంతంతమాత్రంగా ఉన్న జీడిగింజలకు గిట్టుబాటు ధర లేదని గిరిజన రైతులు వాపోతున్నారు. ఒకప్పుడు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం ఏడు మండలాల్లో గిరిజనులకు ప్రధాన ఉపాధి వనరు, జీవనాధారం జీడిమామిడి పంటే. పర్వత ప్రాంతాల్లో, రాళ్లు, రప్పలతో ఉండే నేలల్లో రైతులు జీడిమామిడి తోటలను సాగు చేసేవారు. వ్యాపారులు ఈ సీజన్‌లో ఈ ప్రాంతం నుంచే జీడిపిక్కలను కొనుగోలు చేసి ప్రధాన మార్కెట్టుకు తరలిస్తారు. మన్యంలో పండే జీడిపంటకు పలాస, విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లోని తగరపువలస, విజయనగరం. ఒడిశా ప్రధాన కొనుగోలు కేంద్రాలు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని భావించిన రైతాంగం పంట లేక దిగాలు పడ్డారు. విపరీతమైన చలి, తెగుళ్లు, పిందెలు రాలిపోవడం తదితర సమస్యలతో రైతులు విలవిల్లాడారు. ఈ సీజన్‌లో రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు రాబడి ఆశించే రైతులు ప్రస్తుతం పంట దిగుబడి తగ్గడంతో అయోమయంలో ఉన్నారు. రానున్న రోజుల్లోనైనా మిగిలిన పంట చేతికి రాకపోతుందానని రైతులు ఆశపడుతున్నాడు.

ఆత్మీయ సన్మానం


గుర్తేడులో హెచ్‌ఎం జనకముని దంపతులను సన్మానిస్తున్న సిబ్బంది

వై.రామవరం: మండలంలోని గుర్తేడు స్కూల్‌ కాంప్లెక్సు పరిధిలోని బురదకోట పాఠశాలలో ఉద్యోగ విరమణ చేసిన ఎల్‌ఎఫ్‌ఎల్‌ హెచ్‌ఎం కమిలి జనకముని దంపతులను గుర్తేడు స్కూల్‌ కాంప్లెక్సులో శుక్రవారం ఘన సన్మానించారు. ఎంఈవో కె.తాతబ్బాయిదొర, కాంప్లెక్సు హెచ్‌ఎం సుందరం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సీఆర్‌టీలు, ఉపాధ్యాయ సంఘ నేతలు పాల్గొని శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఆనంద్‌బాబు, నాగప్రసాదు, వెంకటరమణ, లక్ష్మణరెడ్డి, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

పాడేరుకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు


చింతపల్లి నుంచి తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

చింతపల్లిరూరల్‌: వైఎస్సార్‌సీపీ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు శుక్రవారం నామినేషన్‌ దాఖలు చేశారు. ఈ మేరకు మండలంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యతో పాటు అన్ని పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. దీంతో పండగ వాతావరణం నెలకొంది.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం


బాధిత కుటుంబానికి వంట సామగ్రి, సరకులు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్‌ పంచాయతీ ఏ.వణకరాయి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి, ఆదివాసీ సంక్షేమ పరిషత్‌ సభ్యులు సాయమందించారు. అగ్ని ప్రమాద బాధితుడు సుంకర రామచంద్రరావు కుటుంబానికి వంటసామగ్రి, నిత్యావసర వస్తువులను ఆదివాసీ సంక్షేమ పరిషత్‌ అధ్యక్షుడు కారం సీతారామన్నదొర (డిల్లీబాబు) అందజేశారు. సభ్యులు వెంకటరమణ, నానాజీ, రాంబాబు తదితరులున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

కె.కోటపాడు: పాచిలవానిపాలెంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చైత్రశుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, వైస్‌ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, గండి సత్యనారాయణ, సిరపరపు రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయం ప్రారంభం

కె.కోటపాడు: శృంగవరంలో ముత్యాలమ్మ, దుర్గాలమ్మ ఆలయ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం అమ్మవార్ల దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను దుశ్శాలువాతో సన్మానించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


ఊడిపోయిన టిప్పర్‌ టైర్‌

కొయ్యూరు: ప్రయాణంలో ఉన్న ఓ టిప్పర్‌ వాహనం వెనుకభాగం టైర్‌ అకస్మాత్తుగా ఊడిపోయింది.. అయితే త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. మండలోని నడింపాలెం నుంచి రంపుల రహదారిలో శుక్రవారం పెద్ద ప్రమాదం తప్పింది. రంపుల ఉంచి కృష్ణాదేవిపేటకు వెళ్తున్న టిప్పర్‌ వెనక టైర్‌ ఊడిపోయి పడిపోయింది. డ్రైవర్‌ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఊడిపోయిన టైర్‌ పొలాల్లోకి వెళ్లి పడిపోయింది. డ్రైవర్‌ అప్రమత్తంగా లేకుంటే టిప్పర్‌ తిరగబడి ఉండేదని, పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెప్పారు.

అనుకూలించిన వైఎల్‌ఎం-60 నువ్వు రకం

- అధిక దిగుబడి సాధించిన కిమ్మూరు రైతులు


నువ్వు పంట దిగుబడిని అంచనా వేస్తున్న శాస్త్రవేత్త చిరంజీవి

అడ్డతీగల: వైఎల్‌ఎం–60 నువ్వు రకం మంచి దిగుబడి వచ్చిందని పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్‌ ఎస్‌.చిరంజీవి తెలిపారు. గత ఏడాది మండలంలోని కిమ్మూరు గ్రామ రైతులకు ఈ రకం విత్తనాలను ఉచితంగా అందజేసినట్లు ఆయన చెప్పారు. కోత దశకు వచ్చిన నువ్వు పైరును శుక్రవారం క్షేత్ర దినోత్సవం సందర్భంగా పంట కోత చేపట్టి దిగుబడి వివరాలను నమోద చేశామన్నారు. ఈ రకం నువ్వు పైరు తెగుళ్లను తట్టుకుని మంచి దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. ఖరీఫ్‌లో మళ్లీ ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని వారు కోరారు.

డీఏ ఎల్లాజీ మృతికి సంతాపం


ఎల్లాజీ (ఫైల్‌)

కొయ్యూరు: యూ.చీడిపాలెం డిజిటల్‌ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తిమ్మొర్ల ఎల్లాజీ(38) కామెర్ల వ్యాధితో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున కొయ్యూరులో మృతి చెందారు.కొద్ది రోజులుగా కామెర్లతో బాధపడుతున్నారని, పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ఎల్లాజీ మృతిపై ఎంపీడీవో సీతయ్య సంతాపం ప్రకటించారు. మంచి ఉద్యోగిని కోల్పోయామని ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు ఎల్లాజీ స్వగ్రామం అరకులోయలో కొత్తవీధిగా తెలిపారు. ఈ మేరకు యూ.చీడిపాలెం సర్పంచ్‌ దడాల రమేష్‌, సహచర సిబ్బంది సంతాపం తెలిపారు.